


బుద్ధవనం తెలంగాణలోని బౌద్ధ సందర్శన ప్రదేశాలలో ప్రథమంగా నిలుస్తుంది

ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 15 సెప్టెంబరు, 2024 | పేజీలు : 5

# సాయుధ పోరాట చరిత్ర కమ్యూనిస్టులదే

## మట్టిమనుషుల పోరాటంతోనే నిజాం గద్దెకూలింది : సిపిఐ జిల్లా కార్యదర్శి సత్యం

**ప్రజాపక్షం/(నల్లగొండ) నాంపల్లి** : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర కమ్యూనిస్టులకే దక్కుతుందని నాడు నిజాం సర్కార్‌కు తొత్తులుగా మారిన మతోన్మాదులు నేడు సాయుధ పోరాట చరిత్ర హిందూ ముస్లీం పోరాట చరిత్రగా వక్రీకరించడం సిగ్గు చేటు అని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం విమర్శించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 76వ వార్షికోత్సవాల సందర్భంగా శనివారం సిపిఐ నాంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ పోరాటంలో గ్రామ గ్రామాన మట్టి మనుషులు తిరుగుబాటు చేసి దొరల గడియలను కూల్చివేయడం జరిగిందన్నారు. సాయుధ పోరాటంలో గుండ్రాంపల్లి, బైరాన్ పల్లి, కడివేండి గ్రామాలలో చారిత్రాత్మకమైన పోరాటాలు నిర్వహించడం జరిగిందని ఈ పోరాటంలో అనేకమంది అమరులయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఆర్ అంజయ్య చారి, ప్రజానాట్యమండలి అధ్యక్షులు బుసిపాక జగన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ, సిపిఐ మండల కార్యదర్శి ఎస్ రమేష్, సహాయ కార్యదర్శులు ఊరుపక్క వెంకటయ్య, నేతాల రాజు, మండల కార్యవర్గ సభ్యులు కోరే సత్తయ్య, దండిగా వెంకటయ్య, పల్స సైదులు, కానుగుల మహేష్, బుసిపాక ప్రశాంత్, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి నేరెళ్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.




## సెప్టెంబర్ 17 ప్రజా పాలన దినోత్సవం అర్ధరహితం... పల్లా దేవేందర్‌రెడ్డి

**ప్రజాపక్షం/దేవరకొండ** : నైజాంను తరిమికొట్టి ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను అందించిన తెలంగాణ సాయుధ పోరాటాన్ని బిజెపి వక్రీకరిస్తుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి ఆరోపించారు. ఈనెల 11 నుండి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా శనివారం సిపిఐ దేవరకొండ మండల సమితి ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయుధ పోరాట యోధుల విగ్రహాలకు, ప్రజా పోరాటంలో భాగస్వాములైన అమరుల స్మారక స్థూపాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సాయుధ పోరాట వారోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ నాటి నైజాం వ్యతిరేక పోరాటంలో బిజెపి పాత్రే లేదని అన్నారు. బిజెపికి తెలంగాణ విలీన దినోత్సవంపై మాట్లాడే హక్కు లేదన్నారు. ఈకార్యక్రమంలో ప్రజా నాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకట రమణ, మండల కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి, సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దిన్, సిపిఐ కౌన్సిల్ సభ్యులు తూం బుచ్చిరెడ్డి, కనకాచారి, శైలేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, మండల కార్యవర్గ సభ్యులు రంగారెడ్డి, వెంకట్రాములు, యాదయ్య, నీలా వెంకటయ్య, వెంకటేశ్వర్‌రావు, ప్రజా నాట్య మండలి రాష్ట్ర నాయకులు లక్ష్మీ నారాయణ, ఉప్పలయ్య, రవి, ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు వినయ్ తదితరులు పాల్గొన్నారు.



# పదేళ్లైనా పూర్తికాని పెద్దగూడెం పిల్లాయిపల్లి రోడ్డు

### శంకుస్థాపనకే పరిమితం.. నిర్లక్ష్యానికి పరాకాష్ట

### రూ.1.72 కోట్ల నిధులతో రోడ్డు పనులు మొదలు

### సింగిల్ రోడ్డుకు డబల్ రోడ్డు నిర్మాణంగా అనుమతులు

### గత పెండింగ్ బిల్లులు రాలేదని ఏళ్లుగా కాంట్రాక్టర్ నిరీక్షణ

### ధర్నాలు రాస్తారోకోలు చేసినా ఫలితం శూన్యం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** ప్రజాప్రయోజనార్థం చేసే అభివృద్ధి పనులు పదేళ్లయినా పూర్తి కాకపోతే పాలకులు ఎందుకు పవర్ ఎందుకని జగత్పల్లి పెద్దగూడెం పిల్లాయిపల్లి జూలూరు గ్రామస్తులు విమర్శిస్తూ ప్రశ్నిస్తున్నారు.సుమారుగా 6 కిలోమీటర్ల మేర రోడ్డు పూర్తిగా ధ్వంసమై గుంతలుగా ప్రమాదకరంగా మారి ప్రయాణికులకు నిత్యం నరకాన్ని చూపిస్తున్నదని ఆగ్రహా వేశాలు వ్యక్తం చేస్తు న్నారు.ఈ రోడ్డు నిర్మాణం నిర్లక్ష్యానికి గురైన తీరు చూస్తుంటే ప్రజా ప్రతినిధుల చిత్తశుద్ధి ఎలా వుందీ అని ప్రతి ఒక్కరిని ఆలోచింప చేస్తుంది.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే ఫైళ్ళ శేఖర్ రెడ్డి మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి చొరవతో జమ్మల్ల నుండి పెద్ద గూడెం మీదుగా పిల్లాయిపల్లి వరకు, జగత్ పల్లి నుండి పెద్ద గూడెంలను కలుపుతూ ఉన్న రోడ్డును మరమ్మతులు చేపట్టి విస్తరించాలనే ఉద్దేశంతో ముందుగా అనుకున్నట్లు సింగిల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని నిధులు మంజూరు చేసినప్పటికీ గ్రామస్తుల వినతితో డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టేం దుకు అనుమతులు తీసుకొని సరిపడా నిధులు మంజూరు చేసి టెండర్ కూడా ఖరారు చేశారు. ఆ వెంటనే సంబంధి త కాంట్రాక్టర్ రోడ్డు పనులు కూడా చేపట్టడం జరిగింది.కానీ నేటికీ ఈ రోడ్డు అధ్వానంగా దర్శనమి స్తూ పాలకుల నిబ ద్ధతను శంకిస్తుంది. వానొస్తే రోడ్డు వెంట చిన్నపాటి కుంటల మాదిరిగా బురదమయంతో తయారై మరో వైపు పంట పొలాల నుండి అదనపు నీరు దొడ్డుపై చేరి ప్రమాదాలకు నెలవులుగా మారి వాహనదారులకు ప్రయాణీకులకు తీవ్ర ఇబ్బందిగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత పది ఏళ్ల నుంచి గ్రామ పెద్దలు మాజీ సర్పంచులు పార్టీలకతీ తంగా ముఖ్య నాయకులు గత ఎమ్మెల్యేకు ప్రస్తుత ఎమ్మెల్యేకు కూడా ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ ఫలితం శూన్యంగా కనబడుతూ ఊకదంపుడు హామీలతో ఉదరగొడుతున్నారని ఆరోపిస్తున్నారు. ఈ గ్రామాల పట్ల ఈ రోడ్డు పట్ల పాలకుల నాయకుల అధికారుల నిర్లక్ష్యం ఎంతటి పరాకాష్టకు చేరిందోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు స్థానికులు ఈ డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టడం కోసం ప్రభుత్వం రూ.1.72 కోట్ల నిధులను మంజూరు చేసి టెండర్ కూడా ఖరారు చేసి కాంట్రాక్టర్ కు పనులు అప్పజెప్పగానే పనులు మొదలు పెట్టినప్పటికీ తనకు రావలసిన వేరే ఇతర పనుల పెండింగ్ బిల్లులు గత ప్రభుత్వమే కాక ప్రస్తుత ప్రభుత్వం కూడా ఏమాత్రం ( మిగతా 2లో)

## శ్రీరామ్ ఫైనాన్స్ వేధింపులు భరించలేక వ్యక్తి ఆత్మహత్య

**ప్రజాపక్షం/వలిగొండ** : శ్రీ రామ్ ఫైనాన్స్ వేధింపులు భరించలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రూపని సత్తయ్య(56) వరి కోత మిషన్ కొనుగోలు చేసి జీవనం కొనసాగిస్తున్నాడు. వరి కోత మిషన్ కోసం శ్రీరామ్ ఫైనాన్స్ మోత్కూరులో రుణం తీసుకొని బండి నడవకపోవడంతో సకాలంలో నెల వారి కిస్తులు చెల్లించకపోవడంతో శ్రీరామ్ ఫైనాన్స్ సంస్థ, వారి ఏజెంట్లు వేధించి హార్వెస్టర్ను స్వాధీనం చేసుకున్నారు. దీనితో తీవ్ర మనస్తాపం చెందిన సత్తయ్య గురువారం గడ్డి మందు సేవించి హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృ తుని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యా ప్తు జరుపుతున్నట్లు వలిగొండ ఎస్సై యుగేందర్ గౌడ్ తెలిపారు.



## సిసిరోడ్డు పనులకు శంకుస్థాపన

**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** మండలం పరిధిలోని శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానం గోపలాయ పల్లి గుట్ట సమీపంలో కృష్ణా వాటర్ పంపు హౌస్ వద్ద సీసీ రోడ్డు పనులకు స్థానిక ఎంఎల్‌ఏ వేముల వీరేశం శనివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యుడు దూదిమెట్ల సత్తయ్య యాదవ్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, పట్టణ అధ్యక్షుడు జెర్రిపోతుల భరత్, సీనియర్ నాయకులు సట్టు సత్తయ్య, ఇడుకుల సంపత్, గడ్డం పశుపతి తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు జాగ్రత్తలు ...



**ప్రజాపక్షం/కోదాడః** గణేష్ నిమజ్జనానికి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ అన్నారు. శనివారం పట్టణంలోని పెద్ద చెరువు వద్ద వినాయక నిమజ్జన స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆర్డీవో సూర్యనారాయణ,మున్సిపల్ కమిషనర్ రమాదేవి, డియస్పీ శ్రీధర్ రెడ్డి,సిఐలు,ఎస్ఐలు పాల్గొన్నారు.

## దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం అడ్డగూడూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు అభిమానులు ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి, టపాకాయలు కాల్చి మిఠాయిలు పంచారు. అనంతరం పలువురు ముఖ్య నాయకులు సూర్యాపేటలో రాంరెడ్డి దామోదర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు వళ్లంభట్ల రవీందర్ రావు, గూడేపు పాండు, మాజీ ఎంపీటీసీ పెండేల భారతమ్మ, గూడే పు నాగరాజు, కడారి రమేష్, మారిశెట్టి మల్లేష్, రవీంద్ర చారి, ఏనుగుతుల నాగరాజు, నవీన్, నవీన్ పాల్గొన్నారు.

మండల కేంద్రంలో శనివారం మాజీమంత్రి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



**ప్రజాపక్షం/మోత్కూర్ :** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చెయ్యాలని, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మోత్కూర్ మండలం ముషిపట్ల గ్రామ శాఖ సమావేశం నేర్లకంటి సత్తయ్య అధ్యక్షన నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిధిగా హాజరై, ఆయన మాట్లాడుతూ రైతు భరోసా ఎకరానికి రూ.15000, ఆసరా పెంక్షన్ వృద్దులకు రూ.4000, మహిళలకు నెలకు రూ.2500, ఇండ్లు, రేషన్ కార్డులు, అని అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనదని విమర్శించారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముషీపట్ల గ్రామంలో ఉన్న ఊర చెర్వు కట్ట వేడెల్పు చేసి, sc కాలనిలో సీసీ రోడ్లు, కమిటీ హాలు, గ్రామ పంచాయితీ భవనం నిర్మించాలని అన్నారు. అంతేకాకుండా ముషీపట్ల నుండి బుజిలాపురం వరకు, ముషీపట్ల కాల్మకుంట నుండి అనాజిపురం వరకు, పనకబండ నుండి, ముషీపట్ల వరకు బిటి రోడ్లు వేసి, గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు పైళ్ల యాదిరెడ్డి గారు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, పైళ్ల రాంరెడ్డి, పాటి శ్రీనివాస రెడ్డి, నార్లకంటి సత్తయ్య, భువనగిరి యాదయ్య పాల్గొన్నారు.

# సీతారామ్ ఏచూరికి పలువురు నివాళులు



**ప్రజాపక్షం /నార్కట్ పల్లిః** సీతారాం ఏచూరి మరణం భారతదేశానికి, సిపిఐ(ఎం)కి,ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చెరుకు పెద్దులు అన్నారు. నార్కట్ పల్లి బస్టాండ్ సెంటర్లో ఆయన చిత్రపటానికి ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కల్లూరి యాదగిరి, చింతపల్లి బయన్న, కొప్పు శ్రవణ్,ఆమనగంటి ఐలయ్య, దండు రవి, బొల్లెదు సైదులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చింతలపాలెంః** సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం ప్రజాస్వామిక ఉద్యమాలకు తీరనిలోటని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ ఏచూరి సంతాప కార్యక్రమాన్ని నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వట్టెపు సైదులు,పోసనబోయిన హుస్సేన్, సుందర మల్లేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

## కొవ్వొత్తుల ర్యాలీ

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** మండలంలోని గౌస్ కొండ గ్రామంలో తెలంగాణ ఉద్యమ నేత నియోజక ప్రజలకు మొట్టమొదటి ఫ్లోరైడ్ రహిత నీటిని అందించిన గొప్ప దాత జిట్ట బాలకృష్ణారెడ్డి ఆత్మ శాంతి కొరకై శుక్రవారం రాత్రి పార్టీలకతీతంగా గ్రామ ప్రజలు సుమారు 200 మంది పాల్గొని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వాకిటి బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మునుకుంట్ల నరేష్, నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు గుర్రం శ్రీధర్ రెడ్డి, వంగూరి స్వామి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** జిట్టా బాలకృష్ణారెడ్డి మృతి పట్ల సంతాపం తెలుపుతూ భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో జిట్టా బాలకృష్ణారెడ్డి అభిమానులు బిఆర్ఎస్ నాయకులు శనివారం రాత్రి భారీ కొవ్వొత్తులర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, రామయ్య, శ్రీనివాసు, సోమయ్య, శ్రీకాంత్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్లైనా పూర్తికాని పెద్దగూడెం పిల్లాయిపల్లి రోడ్డు

(మొదటి పేజీ తరువాయి)

చెల్లించక పోవడంతో సదరు కాంట్రాక్టర్ పనులను మధ్యలోనే నిలిపివేసి జాప్యం చేస్తు న్నాడు. ఇదే విషయాన్ని ప్రస్తుతం ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డికి గ్రామస్తులు ముఖ్య నాయకులు ప్రభుత్వంతో మాట్లాడి వెంటనే రోడ్డు పనులను పూర్తి చేయాలని రోడ్డు అధ్వాన్న పరిస్థితిని వివరించి గోడును వెల్లబోస్తూ వస్తూ ఉన్నారు. కానీ రోడ్డు పరిస్థితి మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా దర్శనమిస్తోంది ఆ రోడ్డున వెళ్లే ప్రతి ప్రయాణికుడికి. పెద్దగూడెం చెరువు కట్ట విస్తరణ చేపట్టి మధ్యలోనే పనులు నిలిపివేయడంతో సింగిల్ మార్గంగా రోడ్డు ప్రమాదకరంగా మారింది. ఆ చెరువు కట్టపై రాత్రి వేళల్లో ఆదమరిచి ప్రయాణం చేస్తే ఖచ్చితంగా నరకానికి వెళ్ళటం ఖాయంగా కనిపిస్తోంది వెళ్లిన ప్రతి ఒక్కరికి. నిజానికి ఈ రోడ్డు వెంట అక్కడక్కడా రెండు వరసల సిసి రోడ్లు పూర్తి అయినప్పటికీ మధ్యలో మిగిలి పోయిన పనులు మాత్రమే అసంపూర్తిగా ఉన్నాయని ఆ మాత్రం వాటిని కూడా పూర్తి చేయలేక పోయే అసమర్థత పాలకుల్లో కనిపిస్తుందని నిరాశ చెందు తున్నారు గ్రామ యువకులు.రోడ్డు బాగుంటే ప్రయాణం కోసం నాలుగు నిమిషాలు పట్టే ఈ రోడ్డులో భయంకరంగా ఉండటం వల్ల 40 నిమిషాల సమయం తీసుకుంటుందని ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి ఉండదని అని సగటు ప్రయాణికుడు పాలకుల అధికారాన్ని వెక్కిరిస్తున్నారు. గ్రామస్తులు నిరసనగా ముళ్ల కంచెలతో ధర్నాలతో రహదారి దిగ్బంధం చేశారు. ఇకనైనా ఈ రోడ్డు నిర్మాణానికి అడ్డుగా ఉన్న సాంకేతిక సమస్యలను పరిష్కరించి వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టి పూర్తి చేయాలని గ్రామస్తులు, పార్టీలకతీతంగా ప్రజాప్రతినిధులు యువకులు, విద్యార్థులు వివిధ సంఘాల నాయకులు కోరుతున్నారు.

## ఈనెల 21వరకూ అవకాశం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** ఓటర్ల జాబితాలో అభ్యంతరాల స్వీకరణకు ఈనెల 21 వరకు అవకాశం ఉందని ఎంపీడీవో ఆర్.భాస్కర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గ్రామపంచాయతీలలో వార్డుల వారి ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రదర్శించడం జరిగిందని గ్రామ పంచాయతీ వార్డుల వారి ముసాయిదా ఓటర్ల జాబితాను సరి చూసుకొని ఏమైనా అభ్యంతరాలు ఉంటే పోచంపల్లి పట్టణ కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 21 వరకు లిఖిత పూర్వకంగా తెలియజేయాలని కోరారు. ఎన్నికల సంఘం ఆదేశాల దరిమిలా ఈ19న ఉ.గం.11లకు మండల స్థాయి అన్ని రాజకీయ పక్షాలతో ఎంపీడీవో/జిల్లా సహాయ ఎన్నికల అధికారిచే సమావేశము నిర్వహించబడునట్లు ఆయన తెలిపారు.

## జిట్టా కొత్త పాటల సిడి ఆవిష్కరణ



**ప్రజాపక్షం /భువనగిరి:** తెలంగాణ ఉద్యమకారుడు, గొప్ప వ్యక్తి జిట్టా బాలకృష్ణన్న యాదిలో భాగంగా కొత్త పాటల సీడీని భువనగిరి పట్టణంలోని సాయి కన్వెన్షన్ హాల్‌లో మాజి శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ పాటకి నిర్మాత సురకంటి మురళీధర్ రెడ్డి, గాయకుడు :రామాంజనేయులు తాడూరి, రచన : బొల్లికొండ సంపత్ రాచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొల్పుల అమరేందర్, వలిగొండ సింగిల్ విండో చైర్మన్ సురకంటి వెంకటరెడ్డి, భువనగిరి జిల్లా అధ్యక్షుడు పాండు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ



**ప్రజాపక్షం/కోదాడ:** వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, కాంగ్రెస్ సీనియర్ నాయకులు యెర్నేని బాబు,వంటిపులి వెంకటేష్‌లు అన్నారు.శనివారం మున్సిపాలిటి పరిధిలోని 29వ వార్డులో కౌన్సిలర్ వంటిపులి రమా శ్రీనివాస్ మానవతా ధృక్పథంతో ముందుకు వచ్చి నెలరోజులకు సరిపడా బియ్యం, నిత్యవసర సరుకుల పంపిణీని గడపగడపకు తిరిగి వంద బాధిత కుటుంబాలకు అందచేశారు.

## ముషిపట్ల సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిగా శ్రీనివాసరెడ్డి

**ప్రజాపక్షం/మోత్కూరు :** సిపిఎం పార్టీ ముషిపట్ల గ్రామ శాఖ కార్యదర్శిగా పాటి శ్రీనివాసరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం మండలం ముషీపట్ల గ్రామంలో జరిగిన సిపిఎం పార్టీ గ్రామశాఖ సమావేశంలో పాటి శ్రీనివాస్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు విలేకరులకు తెలిపారు. అనంతరం నూతనంగా కార్యదర్శిగా ఎన్నికైన పాటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తూ, కార్యకర్తలకు అందుబాటులో ఉండి, పార్టీ బలోపేత్తానికి కృషిచేస్తానని అన్నారు.

## నేటి నుండి ముత్యాలమ్మ జాతర షురూ

ప్రజాపక్షం/హుజూర్‌నగర్: పట్టణంలో ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా నిర్వహించే ముత్యాలమ్మ జాతరను ఈ నెల 15,16 తేదీల్లో నిర్వహించేందుకు ముత్యాలమ్మ జాతర కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ నెల 15న పెద్ద ముత్యాలమ్మ తల్లి,16న చిన్న ముత్యాలమ్మ,19న కనదుర్గమ్మ అమ్మవారి జాతర జరగనున్నది. పట్టణ ప్రజలంతా ముత్యాలమ్మ జాతర ఉత్సవాలను విజయవంతం చేయాలని ముత్యాలమ్మ జాతర కమిటీ సభ్యులు,కుల పెద్దలు కోరారు.

అమ్మవారిని దర్శించుకోనున్న మంత్రి ఉత్తమ్

నేడు పట్టణంలో జరిగే ముత్యాలమ్మ జాతరలో భాగంగా రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ



ప్రజాపక్షం/కోదాడరూరల్: ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ కోదాడ వారి ఆధ్వర్యంలో శనివారం మండలంలోని కిష్టాపురం,తొగర్రాయి,కూచిపుడి గ్రామాలలోని వరద బాధితులకు బ్రాంచ్ మేనేజర్ శ్రీకాంత్ నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు సిబ్బంది నవీన్, శివ, రామకృష్ణ,నవీన్,శ్రీను,ఉదయ్ పాల్గొన్నారు.

## చెక్కుల పంపిణీ

ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్: మండలంలోని బూరగడ్డ గ్రామానికి చెందిన గువ్వల అరుణ, సురభి శాంతమ్మకు సిఎం సహాయ నిధి పథకం ద్వారా మంజూరైన రూ.35వేల విలువగల చెక్కులను శనివారం మాజీ సర్పంచ్,హుజూర్‌నగర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, మాజీ ఎంపిపి గూడెపు శ్రీనివాస్‌లు వారికి అందచేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని బూరగడ్డ నల్లకట్ట చెరువు తెగిపోవడంతో అట్టి చెరువును మాజీ ఎంపిపి గూడెపు శ్రీనివాస్,మాజీ సర్పంచ్, హుజూర్‌నగర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్ ఇరిగేషన్ డిఈ భిక్షంతో కలసి పరిశీలించారు.

## తెలంగాణ స్టేట్ కోపరేటివ్ అర్బన్ బ్యాంక్స్ ఫెడరేషన్ డైరెక్టర్‌గా తడక రమేష్

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: తెలంగాణ స్టేట్ కోపరేటివ్ అర్బన్ బ్యాంక్స్ ఫెడరేషన్ హైదరాబాద్ డైరెక్టర్‌గా పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ నామినేట్ అయ్యారు. హైదరాబాదు సెంట్రల్ కోర్ట్ హోటల్లో శనివారం జరిగిన బోర్డు సమావేశంలో టిఎస్సి యుబి ఫెడరేషన్ చైర్మన్ వేమిరెడ్డి నరసింహారెడ్డి ఆయనను కోఆప్టెడ్ డైరెక్టర్‌గా ఎన్నుకున్నారు. ఆయన ఈ పదవిలో మూడు సంవత్సరాలు కొనసాగుతారు. ఈ సందర్భంగా పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్స్ బ్యాంకు సిబ్బంది చేనేత వ్యాపారులు కార్మికులు వివిధ చేనేత సంఘాలు, వివిధ పార్టీల నాయకులు శ్రేయోభిలాషులు అభిమానులు ఆయనకు అభినందనలు తెలియజేశారు. పోచంపల్లి అర్బన్ బ్యాంకు అభివృద్ధికి ఈ ఎన్నిక ఎంతో దోహదపడుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు.




# దాతల సహాయం మరువలేనిది



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: పట్టణంలోని మోడల్ అమ్మ ఆదర్శ పాఠశాలగా ఎంపికైన జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహాయం మరువలేనిదని ఎంఈవో బాలాజీనాయక్ అన్నారు. శనివారం విజ్ఞాన ప్రచురణలు నెల్లూరు అనే స్వచ్ఛంద సంస్థ రూ.38వేల విలువగల 365 పుస్తకాలను పాఠశాలకు అందించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు అందించిన పుస్తకాల్లో మహనీయుల జీవిత చరిత్రలు, సాంకేతిక పరిజ్ఞాన పుస్తకాలు వంటివి అనేకం ఉన్నాయని, విద్యార్థినిలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులకు లైబ్రరీలోని పుస్తక పఠనంపై ఆసక్తిని పెంచేందుకు ఒక పిరియడ్‌ను కేటాయించాలన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో పాఠశాలను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 'సూర్యాపేట జిల్లా సమగ్ర స్వరూపం' గ్రంథ ఆవిష్కరణ



ప్రజాపక్షం/సూర్యాపేట: సూర్యాపేట జిల్లా సమగ్ర స్వరూపం గ్రంథం భవిష్యత్ తరాలకు, పరిశోధకులకు, సాహితీ ప్రియులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సారస్వత పరిషత్ ప్రధాన కార్యదర్శి ఆచార్య జురుచున్నయ్య, పరిషత్ సభ్యులు సిల్మా నాయక్, రింగు రాంమూర్తిలు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సుధా బ్యాంక్ ఆడిటోరియంలో గ్రంథ కమిటీ కన్వీనర్ పెద్దిరెడ్డి గణేష్ అధ్యక్షతన తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో ముద్రించిన సూర్యాపేట జిల్లా సమగ్ర స్వరూపం గ్రంథాన్ని ఆచార్య ఎల్లూరి శివారెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు సంవత్సరాల కృషితో పెద్దిరెడ్డి గణేష్ కన్వీనర్‌గా, డాక్టర్ కె రాందాస్, వేముల వెంకటేశ్వర్లు, పుష్పాల కృష్ణమూర్తి, షిలా జి వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులుగా వివిధ రంగాలకు చెందిన మరో 40 మంది రచయితలుతో ఈ గ్రంథం రూపొందించబడిందన్నారు. అనంతరం ఈ గ్రంథంలో తమ వ్యాసాలు ప్రచురితమైన 40 మంది రచయితలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కెవిఎల్, దామరాజు, సూర్యకుమార్, సిల్వర్ లింగమూర్తి, సాగర్ల సత్తయ్య, పెరుమాళ్ళ ఆనంద్, సిరికొండ నర్సింహ్మారాజు, డాక్టర్ రామయ్య పాల్గొన్నారు.

# బహిరంగసభను జయప్రదం చేయాలి



ప్రజాపక్షం/నేరేడుచర్ల: తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు బహిరంగసభ ఈ నెల 21న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరగనున్నదని అట్టి బహిరంగసభను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు సిపిఐ,వ్యకాస,కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం సిపిఐ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలు కొరకు సిపిఐ కార్యకర్తలు,వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలు,బీసీ హక్కుల సాధన సమితి కార్యకర్తలు తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని ఆయన పిలుపు నిచ్చారు. బహిరంగ సభకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా,రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితియ సభ్యులు పల్లా వెంకటరెడ్డి,రాష్ట్ర సహాయ కార్యదర్శులు నక్కల బాలమల్లేష్, తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ మండల,పట్టణ కార్యదర్శులు యల్లబోయిన సింహాద్రి,కత్తి శ్రీనివాసరెడ్డి, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను పాల్గొన్నారు.

# వారోత్సవాలను జయప్రదం చేయాలి



ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం): ఈనెల 11వ తేదీ నుండి 17వ తేదీ వరకు జరిగే తెలంగాణ సాయుధ పోరాట విలీనోత్సవ సభలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు కోరారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన సిపిఐ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చినప్పటికీ నైజాం రాజు పరిపాలనలోనే తెలంగాణ ఎనిమిది జిల్లాలు, మహారాష్ట్ర ఐదు జిల్లాలు, కర్ణాటక మూడు జిల్లాలు భారతదేశంలో విలీనం కాలేదని, నాడు తెలంగాణ సాయుధ పోరాటంతో 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ విముక్తి చెంది,భారతదేశంలో విలీనం అయిందని అన్నారు. తెలంగాణ విలీన వారోత్సవాలను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సిపిఐ పార్టీ మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు భాగంగా ఆత్మకూరు మండలంలో 16వ తారీఖు సోమవారం నాడు గ్రామ గ్రామాన కమ్యూనిస్టు పార్టీ నాయకుల స్తూపాల వద్ద జోహార్లు అర్పించాలని అన్నారు. మండలంలో 10 గ్రామాలకు అందుబాటులో ఉన్న రహీంఖాన్ పేట స్టేజి వద్ద అన్ని డిపోలకు చెందిన, అన్ని రకాల బస్సులను ఆపాలని కోరారు. బునాదిగాని కాలువ పనులను వెంటనే పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని ఆయన అన్నారు. సోలిపురం లింగారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జల్లి రాములు, బొబ్బల లాల్ రెడ్డి, కసరబోయిన సత్తయ్య, యాస బుచ్చిరెడ్డి, సుల్తాన్ పురుషోత్తం, సోమనబోయిన నరసింహ, పంజాల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌సి, డిఏ ప్రకటించాలి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయుల పీఆర్‌సీ, డీఏ విషయమై ఈనెల 20న జరగనున్న క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకొని ప్రకటన చేయాలని బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ్‌నాయక్ అన్నారు. శనివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ 2022 సంవత్సరం నుంచి డీఏలు రావాల్సి ఉన్నాయని, 2023 జూన్ నుంచి నూతన పీఆర్‌సీ ప్రకటించాల్సి ఉందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్రతి క్యాబినెట్ సమావేశాల్లో డీఏ, పీఆర్‌సీ గురించి నిర్ణయం తీసుకుంటారని ఆశతో ఎదురు చూస్తున్నారని చెప్పారు. ఇప్పటికే ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని, ప్రస్తుత క్యాబినెట్ సమావేశాల్లో వాటి విషయమై ప్రకటన చేయాలని సూచించారు. సమావేశంలో రమేష్, సైదా, జమ్లా, శ్రీను, లక్ష్మణ్, మోతిలాల్, నెహ్రూ, మక్లానాయక్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్ర విద్యార్థుల ప్రతిభ




ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ఇటీవల మారుతి ఆర్ట్ అకాడమి గుజరాత్ వారు నిర్వహించిన 13వ ఆల్ ఇండియా చిత్రలేఖన పోటీల్లో పట్టణానికి చెందిన శాస్త్ర హైస్కూల్ విద్యార్థులు సంహిత వేసిన చిత్రానికి బంగారు పతకం, కె.శశిప్రియ, మహీధర్, నిహాల్ కృష్ణ, తనూజ్, జశ్వంత్, దార్మిక్‌లు వేసిన చిత్రాలకు మెరిట్ సర్టిఫికెట్స్ లభించినట్లు ప్రిన్సిపాల్ పి.సింధు, డ్రాయింగ్ మాస్టర్ ఇ.విజయకుమార్‌లు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా చిత్రలేఖనంలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ యరచంద్రశేఖర్‌రెడ్డి, కరస్పాండెంట్ పాశం శ్రీధర్‌రెడ్డిలు అభినందించారు.

## విద్యార్థులకు షూ పంపిణీ



ప్రజాపక్షం/చండూరు: చండూరు మండలం పుల్లెంలలోని ప్రాథమిక ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు శ్రీ వినీషారెడ్డిరాణా సంగ్రామ్ రెడ్డి సహకారంతో సుమారు 75వేల రూపాయల విలువ చేసే షూ లను శనివారం పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రుద్రగొని సరస్వతి తో కలిసి వినీషారెడ్డి తండ్రి బొబ్బల భాస్కర్‌రెడ్డి చేతుల మీదుగా 180మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది , గ్రామ ప్రజలు బొబ్బల భాస్కర్ రెడ్డిని శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జడ్‌పిహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయురాలు రుద్రగొని సరస్వతి , ప్రథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి హైమావతి, లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ శ్రీ ప్రదీప్ , క్లబ్ ప్రెసిడెంట్ మైల అశోక్‌రెడ్డి, క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ శ్రీ సంజీవరెడ్డి, క్లబ్ చండూరు ప్రెసిడెంట్ జానయ్య పాల్గొన్నారు.

## డిపిఆర్ ఆమోదించాలి




ప్రజాపక్షం/చండూరు: డిండి ఎత్తిపోతల పథకానికి డిపిఆర్‌ను ఆమోదించాలని ,పర్యావరణ అటవీ శాఖ అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో చండూరు తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన రెండవ రోజు రిలే నిరాహార దీక్షలు శనివారం రోజు ముగిసిన అనంతరం స్థానిక డిప్యూటీ తహసీల్దార్ నిర్మలకు వివిధ డిమాండ్‌లతో కూడిన మెమోరాండం అందించారు. బహుజన సమాజ్ పార్టీ, ఎమ్మార్పీఎస్ నాయకులు నారపాక అంజి మాదిగ, సామ్రాట్ కిరణ్, పూదరి ధనుంజయ్ లు దీక్షలో పాల్గొని సిపిఎం నాయకులకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మొగుదాల వెంకటేశం , మండల పార్టీ సహాయ కార్యదర్శి జెరిపోతుల ధనుంజయ్యగౌడ్ , అన్నెపాక శంకర్, చిట్టిమల్ల లింగయ్య పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలు



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని నిదాన్‌పల్లి గ్రామంలో గల వినాయక మండపం వద్ద ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శోభానాద్రిపురం గ్రామానికి చెందిన బొడిగె నరేష్ కుమారుడి డోలరోహణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన గుంటి బాలనరసింహా అనారోగ్యంతో మృతిచెందగా ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. అదేవిధంగా ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన సత్యనారాయణ, మల్లమ్మ, బాలరాజులు ఇటీవల మృతిచెందగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. అదేవధంగా అదే గ్రామానికి చెందిన గర్దాసు సత్తయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించారు. ఆయన వెంట రాజిరెడ్డి, నర్సిరెడ్డి, పూస బాలనరసింహా, కోనూరు సాయికుమార్‌గౌడ్, ఎండి.అక్రమ్, జమీరొద్దిన్ తదితరులు ఉన్నారు.



**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్:** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు కాలనీ ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని వార్డు కౌన్సిలర్ నాగరాజు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని ఓల్డ్ వీటి కాలనీలో ఏర్పాటు చేసిన గణపతికి మహిళలు పెద్ద ఎత్తున కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ నాగరాజు మాట్లాడుతూ ప్రతిరోజు మహిళలు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సరిత, విజయలక్ష్మి, జ్యోతి రెడ్డి, పద్మ, లక్ష్మి, శైలజ పెద్ద ఎత్తున మహిళలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** గణనాధుని ఆశీస్సులు అందరిపైన ఉండాలని అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని రాఖీల్స్ కాలనీ అధ్యక్షుడు అయితగోని సైదులు గౌడ్, ఆకాంక్షించారు. నల్లగొండ పట్టణంలోని రాఖీల్స్ కాలనీ రోడ్ నెంబర్ 6 లో ప్రతిష్టించిన గణపతి విగ్రహం వద్ద శనివారం మహిళలు కుంకుమ అర్చన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోమనబోయిన నరసింహ యాదవ్, నాగబాబు యాదవ్, అంజయ్య యాదవ్, కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ రామన్నపేట:** గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనాన్ని భక్తులు శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎస్ఐ మల్లయ్య అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి డిజే సౌండ్ అనుమతి లేదని, రాత్రి 10గంటల వరకే తక్కువ శబ్ధంలో ఎవరికి ఇబ్బందుల లేకుండా వినాయక శోభాయాత్ర నిర్వహించుకోవాలని అన్నారు.



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** మండల కేంద్రంలోని వాసవి మాత ఆలయంలో ఆర్యవైశ్య సంఘం, ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణ నాధునికి శనివారం భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు సముద్రాల ధనయ్య, జిన్నం రామ్మూర్తి, ముచ్చర్ల కరుణాకర్, మారం వెంకటేశ్వర్లు, తెరేటిపల్లి విఠల్, తెరేటిపల్లి రమేష్, తడకమళ్ళ శ్రీనివాస్ తదితర భక్తులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండల కేంద్రంలో స్థానిక చౌరస్తాలో చౌరస్తా యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై జగన్ విచ్చేసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌరస్తా యువజన సమాఖ్య కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ హాలియా:** హాలియా పట్టణ కిరాణం అసోసియేషన్ ఆధ్వర్యంలో సాగర్ రోడ్డులో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్పర్సన్ సలహాదారు కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి నరేందర్ రెడ్డి, హాలియా ఎస్ఐ సతీష్ రెడ్డి ప్రారంభించారు. . అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎడవెల్లి నరేందర్ రెడ్డి, ఎస్సై సతీష్ రెడ్డి, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టిపోలు యాదగిరి లు అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెంపటి శ్రీనివాస్, పాంపాటి శ్రీనివాస్, శ్రీనివాస్, వెంకటేష్, చీదెళ్ల లింగయ్య, వెంకటేశ్వర్లు, కుక్కడపు రమేష్, కుక్కడపు గోపి తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం /నార్కట్ పల్లి:** మూడవ వార్డు కుమ్మరి బజార్లో శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మాజీ ఎంపిటిసి సభ్యురాలు రాధారపు విజయలక్ష్మి ఆధ్వర్యంలో మహిళలు కుంకుమ అర్చన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, శివాజీ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/బీబీనగర్ :** శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాల భాగంగా శనివారం మండల కేంద్రంలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి టీచర్స్ కాలనీ, బీసీ కాలనీ, ఎస్సీ కాలనీలలో నెలకొల్పిన శ్రీ వినాయక విగ్రహాల వద్ద ఆయన కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు ఎమ్మెల్యేలు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి నరేందర్ రెడ్డి, మల్లగారి శ్రీనివాస్ గుప్తా, కాసుల ఆంజనేయులు గౌడ్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చండూరు:** వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చండూరు మున్సిపల్ పట్టణంలోని అయ్యప్ప నగర్ లోగల అయ్యప్ప దేవాలయంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో సిపిఐ చండూరు మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్ దంపతులు గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంతులు చెరుపల్లి ప్రవీణ్ శర్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, బోయపల్లి హనుమంతు గౌడ్, సరికొండ వెంకన్న, భీమనపల్లి శేఖర్ , బుచ్చాల ప్రవీణ్ గౌడ్, భూతరాజు దశరథ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్:** మండలంలోని వేపలసింగారం గ్రామంలోని 11వ వార్డులో రామాలయం వద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తులు భక్తిశ్రద్దలతో శనివారం ఘనంగా నిర్వహించారు.ఉత్సవాలలో భాగంగా రామాలయం రైడర్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని దాతలు గ్రామ మాజీ సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి, చక్కెర శంభిరెడ్డిచంద్రకళ దంపతులు ప్రారంభించారు.కార్యక్రమంలో రామాలయం రైడర్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం వెల్వర్తి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం మారబోయిన బిక్షపతిఇంద్ర, మారబోయిన నిశాంత్‌సుష్మ గ్రామంలోని ప్రజలందరికీ అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మారబోయిన అంజయ్య అండాలు అన్నదానంలో భాగంగా ఒక క్వింటా బియ్యం అందజేశారు. అనంతరం ముదిరాజ్ సంఘం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అన్నదాతలను శాలువాతో ఘనంగా సన్మానించారు.



## ఘనంగా హిందీ దివస్

**ప్రజాపక్షం/నందికొండ:** నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో శనివారం ప్రిన్సిపల్ రాజశేఖర్ ఆధ్వర్యంలో హిందీ భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.మొదట బీహార్ రాజేంద్ర సింహా, చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1949 సెప్టెంబర్ 14న హిందీ భాషను జాతీయ భాషగా ప్రకటించడం జరిగిందని ప్రతి విద్యార్థి హిందీ భాషపై పట్టు సాధించాలని, ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రల్లో మాతృభాషతో పాటు హిందీ భాష మాట్లాడడం జరుగుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో జాతీయ హిందీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు , గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు పాల్గొని మాట్లాడుతూ భారత స్వాతంత్ర సంగ్రామంలో హిందీ భాషా పోషించిన పాత్ర హిందీ జాతీయ భాషగా గుర్తించబడటానికి గల ఆవశ్యకత , కారణాలు గురించి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో హింది భాషా అధ్యాపకులను సత్కరించారు. పాఠశాల డైరెక్టర్ సరికొండ వెంకన్న , ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి, ఎండి నజీరుద్దీన్, కృష్ణయ్య, రాధిక పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** భువనగిరి పట్టణంలోని టైమ్స్ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం హింది భాష దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన కళాశాల డైరెక్టర్ అవినాష్ కుమార్ రాయ్, ప్రిన్సిపల్ బాటనీ వెంకన్నల సమక్షంలో కళాశాల హింది భాష అధ్యాపకులు ఎండి రఫీని విద్యార్థులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** మన జాతీయ భాష అయినటువంటి హిందీని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా నేర్చుకోవాలని మండల కేంద్రంలోని జెడ్పిహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర్‌రావు విద్యార్థులకు సూచించారు. హింది భాషా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు సాంస్కృతిక, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీసు సూచనలు పాటించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** గణేష్ నిమజ్జనం, శోభాయాత్ర సందర్భంగా నిర్వాహకులు పోలీసు సూచనలను తప్పనిసరిగా పాటించాలని లేకుంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వన్ టౌన్ సీఐ కోట కరుణాకర్ అన్నారు. శోభాయాత్రలో డిజే సౌండ్ బాక్సులను ఉపయోగించరాదని, శోభాయాత్రలో అవాంఛనీయ సంఘటనలు జరిగితే నిర్వాహకులదే పూర్తి బాధ్యతన్నారు. శోభాయాత్రలో బాణాసంచా పేల్చవద్దని, మత విద్వేష పాటలు పెట్టకూడదని, వ్యాఖ్యలు చేయకూడదన్నారు. చిన్నపిల్లలను తీసుకురావద్దని సూచించారు.




## విరాళాల సేకరణ

**ప్రజాపక్షం/కోదాడ** : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు వరద బాధితుల సహాయార్థం కోసం మేము సైతం మీ కోసం అనే బ్యానర్‌తో విరాళాల సేకరణ కార్యక్రమం శనివారం చేపట్టారు.మండల విద్యాధికారి ఎం.డి సలీం షరీఫ్ విరాళాల సేకరణ ర్యాలీని ప్రారంభించారు.విద్యార్థుల సామాజిక ధృక్పధాన్ని అభినందించారు. పాఠశాల ఇంచార్జి హెచ్ఎం డి.మార్కండేయ,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మంపై పట్టు



ప్రజాపక్షం/నార్కట్ పల్లిః మాంద్ర గ్రామంలో శివాజీ యుత్ దగ్గర బ్రహ్మశ్రీ ఉత్తరపల్లి నరసింహచార్యుల ఆధ్వర్యంలో విద్యార్థులతో పూజ కార్యక్రమం నిర్వహించారు.గణపతి పూజ అనంతరం భగవత్ గీత రామయణం,మహాభారతం గూర్చి చెప్పి హనుమాన్ చాలీసా పారాయణము చేయడం విద్యార్థుల దశ నుండి విద్యార్థులను భక్తి మార్గంలో నడిపించి సనాతన ధర్మాన్ని కాపాడాలని యుత్ సభ్యులకు నర్సింహాచార్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎల్ కెజి నుండి 7 వ తరగతి విద్యార్థులు, యూత్ సభ్యులు బండ శ్రీకాంత్ రెడ్డి,వడ్డేపల్లి వెంకన, కుమ్మరికుంట్ల రమేష్, దొండ నరసింహ్మా, నన్నూరి బిక్షం రెడ్డి, వెంకట్ రెడ్డి, నర్సిరెడ్డి,రాజురెడ్డి పాల్గొన్నారు.

## ఏచూరికి నివాళులు



**ప్రజాపక్షం/ రామన్నపేట:** సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం భారత రాజకీయాలకు తీరని లోటని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేక అశోక్‌రెడ్డి అన్నారు. మండలంలోని సిరిపురం గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం గ్రామశాఖ నాయకులు బలగూరి అంజయ్య, బడుగు రమేష్, అంబటి మల్లారెడ్డి, సురేందర్‌రెడ్డి, భాస్కర్, ప్రభాకర్, సంతోష్‌రెడ్డి, సైదులు, భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : 35 వ వార్డులో ఎన్‌జిబి కాలనీ గణేష్ మండపాల వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇటికాల శ్రీకాంత్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కాలనీ వాసుల విజ్ఞాపన మేరకు 25000 విలువ చేసే మైక్ సెట్ సామాగ్రి 40,000 విలువచేసే వంట గిన్నెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ 35 వార్డు ఇన్చార్జి ఇటుకల శ్రీనివాస్, మంగమ్మ ఉత్సవ సమితి సభ్యులు ఉన్నారు.



# దేశ సమైక్యతకు దారి దీపం హిందీ

**ప్రజాపక్షం/(నల్లగొండ) నకిరేకల్** : విభిన్న సంస్కృతులున్న, విశాల భారతదేశాన్ని ఏకతాటిపై నడిపించడంలో హిందీ భాష కీలక పాత్ర పోషిస్తున్నదని తాటికల్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు, ప్రథమ శ్రేణి హిందీ పండితులు ప్రజ్ఞాపురం వెంకన్న అన్నారు. జాతీయ హిందీ భాషా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ ప్రపంచంలో మాండరిన్ ఇంగ్లీష్ తర్వాత అత్యధికులు మాట్లాడే భాషగా హిందీ ప్రసిద్ధిగాంచిందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు హిందీ పండితులైన ప్రజ్ఞాపూర్ వెంకన్నను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పండుగ తిరుమలయ్య, మోసంగి హరీష్ చంద్ర, మార్త రాములు, నర్రా వెంకటరెడ్డి, లొట్లపల్లి కోటయ్య, నూకల జానయ్య పాల్గొన్నారు.



# కొత్తబావి గ్రామంలో బోర్ ప్రెస్సింగ్



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి** : మండల పరిధిలోని కొత్తబావి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం వెనుకాల ఉన్న బోరులో మోటారు ఇరుక్కుపోయి గ్రామ ప్రజలు నీటి ఎద్దడితో ఇబ్బంది పడుతున్న విషయాన్ని కొల్‌ముంతల్‌పహాడ్ మాజీ ఎంపిటిసి రమావత్ రాణిరాజునాయక్ మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి ద్వారా ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ దృష్టికి తీసుకువెళ్ళారు. స్పందించిన ఎంఎల్‌ఏ బాలునాయక్ కొత్తబావి గ్రామానికి బోరు బండిని పంపించి ప్రెస్సింగ్ చేయించి మోటారు బిగింపజేశారు. నీటి సమస్య తీర్చినందుకు గ్రామస్థులు ఎంఎల్‌ఏ బాలునాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బత్తిని నర్సింహులు గౌడ్, మాజీ ఎంపిటిసి రమావత్ రాణిరాజునాయక్, పిల్లి రామస్వామి, పిల్లి కృష్ణ, ఏరుకొండ రాము, జబ్బు యాదగిరి, వెంకటయ్య, కనకయ్య, యాదయ్య, శ్రీనయ్య పాల్గొన్నారు.

# వామపక్ష ఉద్యమాలకు దిక్సూచి ఏచూరి



**ప్రజాపక్షం/భువనగిరి:** సిపిఎం అఖిలభారత కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం యావత్ భారత రాజకీయాలకు తీరనిలోటని వామపక్ష ఉద్యమాలకు ఒక దిక్సూచి లాంటి గొప్ప నాయకుల్ని కోల్పోయామని సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతశెట్టి వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్‌న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్ అన్నారు. శనివారం స్థానిక సుందరయ్య భవనంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అధ్యక్షతన నిర్వహించిన ఏచూరి సంతాప సభలో వారు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడారు. భారతదేశ రాజకీయాలను గాడిలో పెట్టడంలో వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాలకు దిశా నిర్దేశం చేయడంలో సీతారాం ఏచూరి పాత్ర గొప్పదని, అప్పటి సంకీర్ణ ప్రభుత్వంలో ఎమర్జెన్సీ కాలంలో ప్రభుత్వానికి రాజకీయ విధానం పట్ల అవగాహన కల్పించిన గొప్ప మేధావి అని వారు కొనియాడారు. వీరితోపాటు సంతాప సభలో బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మంగ నర్సింహులు, మాటూరు బాలరాజు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, చెక్క వెంకటేష్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు దేవరకొండ నరసింహాచారి, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ , ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలి



**ప్రజాపక్షం/వేములపల్లిః** ఆంధ్రప్రదేశ్ సీఎం తెలుగు దేశం పార్టీ అధినాయకుడు చంద్రబాబు నాయుడుపై అసత్య ఆరోపణలు చేసిన పాడి కౌశిక్ రెడ్డిని అరెస్టు చేసి అసెంబ్లీలో అతని శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు జడ రాములు యాదవ్, వేములపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పాడి కౌశిక్ రెడ్డికి పిచ్చి పట్టిందని అందుకే తెలుగుదేశం పార్టీ అధినాయకుడిని అసత్య ఆరోపణలతో మాట్లాడుతున్నారని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీలు గ్రేటర్ హైదరాబాదులో సెటిల్ అయినా ఆంధ్రా వాళ్లకు టికెట్లు ఇచ్చి గెలిచిన తర్వాత తమ పార్టీలో చేర్చుకుని ఇప్పుడు ప్రాంతీయ విభేదాలు లేవనెత్తడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ఆయనపై ప్రభుత్వం చర్య తీసుకోనట్లయితే తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ కార్యదర్శి జానీమియా నాయకులు, ఎస్కే రసూల్, అనంతరెడ్డి, దైదరాజు, జడ మల్లేష్, వెంకన్న పాల్గొన్నారు.

## జాతర ఏర్పాట్లను పరిశీలన



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ః** ఈ నెల 15,16 తేదీల్లో పట్టణంలో అత్యంత వైభవంగా జరిగే ముత్యాలమ్మ జాతరలో భాగంగా జాతర ఏర్పాట్లను జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారికి దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పోలీస్ అధికారులకు సూచించారు.ముత్యాలమ్మ జాతర సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్‌శాఖ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటుందన్నారు.భక్తులు క్యూలైన్ పద్ధతి ద్వారా అమ్మవారిని దర్శించుకోవాలన్నారు.కార్యక్రమంలో ఆయన వెంట డియస్పీ శ్రీధర్‌రెడ్డి, సిఐ చరమందరాజు,ఎస్ఐ ముత్తయ్య పాల్గొన్నారు.

## చేనేత కార్మిక సంఘం అధ్యక్షునిగా ఒక్క అవకాశం ఇవ్వండి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** చేనేత కార్మిక సంఘం అధ్యక్షునిగా ఒక్క అవకాశం ఇవ్వండని అభ్యర్థి అంకం పాండు నేత కార్మిక ఓటర్లను అభ్యర్థించారు. నేడు జరగనున్న చేనేత కార్మిక సంఘం ఎన్నికలలో భాగంగా ఆయన శనివారం సభ్యత్వం ఓటు హక్కు ఉన్న ప్రతి నేత కార్మికుల వద్దకు ఇంటింటి ప్రచారం నిర్వహించాడు. అధ్యక్ష పోటీలో ఐదుగురు అభ్యర్థులూ డైరెక్టర్ల పోటీలో 23 అభ్యర్థులు ఉన్నారు. కార్మికుల ఓటర్లు 2500 మంది పైన అన్నారు.

## ఆర్థిక సహాయం అందచేత



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని బోగారం గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు జెల్లా ప్రకాశ్ అనారోగ్య కారణాలతో మృతిచెందగా జిల్లా కాంగ్రెస్ నాయకులు కూనూరు సాయికుమార్‌గౌడ్ స్పందించి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబానికి అందచేశారు. అనంతరం మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాపోలు బలరాం, రాపోలు గణేష్, అంబరుషి, వనం సిద్ధేశ్వర్, రాపోలు శ్రీకాంత్, రాపోలు భావనరుషి, పాండు, బడుగు అమర్‌నాద్, రాజు, జెల్లా గోపాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారం అభినందనీయం

**ప్రజాపక్షం/ రామన్నపేట**: అన్నదానానికి దాతల సహకారం అభినందనీయని కాంగ్రెస్ నాయకులు కందిమళ్ల గోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం గల్లీ బాయ్స్ ఆధ్వర్యంలో నీర్నెముల గ్రామంలోని వినాయక మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగాఉందన్నారు. అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదన్నారు. ప్రజలందరు భక్తిశ్రద్ధలతో సంతోషంగా పండుగను జరుపుకోవాలన్నారు. యువత కూడా ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## ఏచూరికి నివాళులు



**ప్రజాపక్షం /నార్కట్ పల్లిః** నల్లగొండ జిల్లా పరిధిలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీ అఖిలపక్ష విద్యార్థి నాయకుల ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ మాజీ జాతీయ అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. యూనివర్సిటీలోని ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ విద్యార్థి సంఘం నాయకులు వాడపల్లి నవీన్, మోహన్,వంశీ, శిరీష, కావ్య, నవ్య, తదితర విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.